మహిళా దినోత్సవం

సాక్షి అన్నమయ్య జిల్లా




రేపటికి ముందడుగు

శుక్రవారం । 8 । మార్చి । 2024

ఆకాశంలో సగం.. అవకాశాల్లో అగ్రం

ఇంటి తలుపు తట్టి పింఛనిచ్చే వలంటీరు ఆమె..
సచివాలయంలో కొలువుదీరిన కార్యదర్శి ఆమె..
తల్లిగా ఇంటికే కాదు..
పల్లె తల్లిని బాగు చేసే సర్పంచూ ఆమె..
చట్టాలు చేసే సభల్లో ప్రతినిధి కూడా ఆమె..
ఇప్పుడామె ఆకాశంలో సగం కాదు..
అవకాశాల్లో అగ్రభాగమై ప్రగతిపథంలో పయనిస్తోంది.
వైఎస్సార్ సీపీ ప్రభుత్వం 'ఆమె'ను అన్నింటా
అందలమెక్కించడంతో నిలువెత్తు జెండాలా
సగర్వమై రెపరెపలాడుతోంది.



అమ్మ ఒడి పథకం.. తల్లులకు వరం

సంవత్సరం	విడత	తల్లులు	వ్యయం
2022–23	3	1,57,292	రూ.235,93,80,000
2023–24	4	1,52,366	రూ.228,54,90,000

మదనపల్లె సిటీ: రోజంతా కష్ట పడినా పూట గడవటమే కష్టం. పిల్లలను బాగా చదివించాలనే ఆశ. ఉన్నత స్థాయిలో నిలపాలనే కల. వేలాది రూపాయలు ఫీజు రూపంలో కరిగి పోయింది. పై తరగతులకు వెళ్లే కొద్దీ ఆర్థిక స్తోమత సహకరించక ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో అమ్మ ఒడి పథకం తల్లులకు వరంగా మారింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక ఇప్పటి వరకు నాలుగు విడతలు అమ్మ ఒడి తల్లుల ఖాతాల్లో జమ చేయడంతో పిల్లల చదువు ఎలాంటి ఆటంకం లేకుండా సాగుతోంది.

మా పిల్లల విద్యకు దోహదం



నా పేరు సైదా భాను. మదనపల్లె పట్టణం అనపగుట్టలో నివాసము న్నాము. నా భర్త సలీం పెయింటర్. నా కొడుకు సయ్యద్‌బాషాను చదివించాలంటే కష్టంగా ఉండేది. మెకానిక్ పనులకు పంపుదామనుకున్నాం. ఇలాంటి సమయంలో జగనన్న అమ్మ ఒడి పథకం పెట్టి ప్రతి ఏడాది రూ.15 వేలు ఇస్తున్నారు. దీంతో మా కుమారుడు చంద్రకాలనీలోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడు.

నా బిడ్డ చదువుతోందంటే జగనన్న చలువే



నా పేరు షేక్ అస్మా. మదనపల్లె పట్టణం అనపగుట్టలో నివాసమున్నాము. నా భర్త అప్రోజ్ కార్పెంటర్. నా బిడ్డను చదివించాలంటే కష్టంగా ఉండేది. ఇలాంటి సమయంలో జగనన్న అమ్మ ఒడి ప్రవేశపెట్టారు. దీంతో నా కుమార్తె జోయాను మున్సిపల్ పాఠశాలకు పంపుతున్నా. ప్రస్తుతం 6వ తరగతి చదువుతోంది. నా బిడ్డ తిరిగి చదువుకుంటుందంటే జగనన్న చలువే.

ఆలయ అభివృద్ధికి అహర్నిశలు కృషి



రాయచోటిలోని శ్రీ వీరభద్రస్వామి ఆలయ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించాను. ఆలయ ఆదాయాన్ని పెంచుతూ వచ్చిన భక్తులకు ఉచితంగా మూడు పూటల భోజన సౌకర్యం కలిస్తున్నాము. నేను ఇప్పటి వరకు మూడు టర్ములు అంటే నాలుగు ఏళ్లుగా శ్రీ వీరభద్రస్వామి ఆలయ కమిటీ చైర్‌పర్సన్‌గా చేస్తున్నాను.

–పోలంరెడ్డి విజయ, చైర్‌పర్సన్, శ్రీ వీరభద్రస్వామి ఆలయ కమిటీ, రాయచోటి

మహిళా సాధికారతకు నిజమైన అర్థం



మహిళా సాధికారతకు నిజమైన అర్థం చెప్పింది వైఎస్సార్ సీపీ ప్రభుత్వం. మహిళలకు స్థానిక సంస్థల్లో మాత్రమే కాకుండా నామినేటెడ్ పదవుల్లోనూ, నామినేషన్ కాంట్రాక్ట్ పనుల్లోనూ 50 శాతం ఇచ్చేలా ఏకంగా చట్టం చేసిన ప్రభుత్వం జగనన్నది. సచివాలయాల్లో సగానికి పైగా మహిళలు ఉద్యోగాల్లో ఉన్నారు. మహిళల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేశారు.

– షమీమ్‌అస్లాం, ఏపీఎండీసీ చైర్‌పర్సన్

తల్లి సరస్వతే మురిసేలా!

రాజంపేట: తల్లి సరస్వతీ మాతే మురిసిపోయేలా ఆ పిల్లలు చదువుల్లో రాణించారు. ఒకరు ఎస్పీ అయితే.. మరొకరు ఆర్డీవోగా సత్తా చాటారు. నందలూరు మండలంలోని చెయ్యేటి పరీవాహక గ్రామమైన టంగుటూరులో కంభాలకుంట సుబ్బరాయుడు, సరస్వతి దంపతులకు ముగుర్లు కుమార్తెలు. సుబ్బరాయుడు ఆర్టీసీలో కండక్టరుగా పనిచేసి రిటైర్ అయ్యారు. తల్లి సరస్వతి ఏడవ తరగతి వరకు చదువుకున్నారు. కుమార్తెలు లావణ్యలక్ష్మీ, ప్రసన్నకుమారి, మాధవి. ఇందులో లావణ్య, ప్రసన్నకుమారి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించగా, మాధవి ఆ ప్రయత్నంలో ఉన్నారు.



లావణ్యలక్ష్మి

- లావణ్యలక్ష్మీ 2009లో గ్రూప్–1 విజేతగా నిలిచి మచిలీపట్నంలో డీఎస్పీగా తొలిపోస్టింగ్ చేపట్టారు. విజయవాడలో సెంట్రల్ ఏసీపీగా పనిచేశారు. మార్కాపురం ఓఎస్డీగా పనిచేశారు. 14 ఏళ్లుగా వివిధ హోదాల్లో పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఏపీ ట్రాన్స్‌లో ఛీప్ విజిలెన్స్ ఎస్పీగా తిరుపతిలో చేస్తున్నారు.
- అక్క లావ్యణలక్ష్మీని ఆదర్శంగా తీసుకొని ప్రసన్నకుమారి గ్రూప్–1లో టాప్–3గా నిలిచింది. ఆర్‌సీ రెడ్డి ఐఏఎస్ స్టడీ సర్కిల్‌లో కోచింగ్ తీసుకున్నారు. 2023 గ్రూప్–1 ఫలితాల్లో మూడవ ర్యాంక్ సాధించారు. ఆర్డీవోగా నియమితుల య్యారు. ప్రస్తుతం చిత్తూరులో డిప్యూటీ కలెక్టరుగా ట్రైనింగ్‌లో ఉన్నారు.



చదువుల బిడ్డలతో తల్లిదండ్రులు



ప్రసన్నకుమారి

చదువే... ఉన్నతశిఖరాలకు చేర్చింది



మా కలలను నా ముగ్గురు బిడ్డలు నిజం చేశారు. వారికి చదువుకోవాలని పదేపదే చెపుతూవచ్చాను. కుమార్తెలను ఉన్నతంగా చూడాలనుకున్నాం. అదే జరిగింది. చదువే మా బిడ్డల జీవితాలను ఉన్నతశిఖరాలకు చేర్చింది.

–తల్లి, సరస్వతి

అధికారం పీఠంపై..

మదనపల్లె: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. రాష్ట్రంలోని అన్ని పదవుల్లో మహిళలకు 50 నుంచి 60 శాతం వరకు పదవులిచ్చి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గౌరవిస్తున్నారు. అందులో భాగంగా మదనపల్లె మున్సిపల్ చైర్‌పర్సన్‌గా మనూజారెడ్డి, మదనపల్లె ఎంపీపీ రెడ్డెమ్మ, రామసముద్రం ఎంపీపీ కుసుమకుమారి, నిమ్మనపల్లె జెడ్పీటీసీ కె.ప్రమీలమ్మ కీలకపదవుల్లో ఉన్నారు. నామినేటెడ్ పదవుల విషయానికి వస్తే... ఏపీఎండీసీ చైర్‌పర్సన్‌గా షమీంఅస్లాం, తొగటవీరక్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్‌గా శీలంరమణమ్మ, మేదర కార్పొరేషన్ డైరెక్టర్‌గా తాలేసుజాత, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా తట్టిశారదమ్మ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

మహిళలదే పెత్తనం

మదనపల్లె మున్సిపాలిటీ 63 ఏళ్ల చరిత్రలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో తొలి మహిళా మున్సిపల్ చైర్‌పర్సన్‌గా మనూజారెడ్డి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మదనపల్లె మున్సిపాలిటీలోని 35 వార్డుల్లో సగానికి పైగా మహిళలు కౌన్సిలర్లుగా ఉన్నారు. అధికారుల విషయానికి వస్తే... కమిషనర్ ప్రమీల, డీఈ శ్రావణి, ఏఈలు బండపల్లిశిరీషా, స్నేహప్రియ, మండల తహసీల్దార్ రమాదేవి ఉన్నారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైస్ ఎంపీపీలుగా అధికశాతం మహిళలే పదవుల్లో ఉంటున్నారు.

రక్షకుడిగా సీఎం జగన్



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మహిళలకు రక్షకుడిగా పరిపాలన చేస్తున్నారు. పిల్లలను చదివించాలంటూ తల్లులకు అమ్మ ఒడి పథకం ద్వారా ఏటా వారి బ్యాంకు ఆకౌంట్లలో డబ్బులు వేస్తున్నారు. చదువుతోపాటు నాయకత్వ లక్షణాలు అలవాటు చేసుకుని, సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగేలా ప్రణాళికలు సిద్ధం చేసి మహిళలను ప్రోత్సహిస్తున్నారు. ప్రతిరంగంలో రాణించేలా సముచిత స్థానం ఇచ్చి గౌరవిస్తున్నారు. మాలాంటి వారికి చైర్‌పర్సన్ పదవులను, కౌన్సిలర్లుగా అవకాశాలు కల్పించి రాజకీయంగా ప్రోత్సహించారు.

– మనూజారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్, మదనపల్లె.

న్యూస్‌రీల్

పాఠశాలలకు 220 పనిదినాలు ఉండాలి

రాయచోటి టౌన్: ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు 2023–2024 అకడమిక్ సంవత్సరానికి సంబంధించి పని దినాలు 220 రోజులు తగ్గకుండా నిర్వహించాలని అన్నమయ్య జిల్లా విద్యాశాఖాధికారి శివప్రకాష్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొన్ని పనిదినాలలో ప్రత్యేక సందర్భంలో ఆయా పాఠశాలలకు సెలవు ప్రకటించడం వల్ల పని దినాలు తగ్గినట్లు అయితే వారు శనివారం (9.3.2024) యథావిధిగా నిర్వహించాలని తెలిపారు. ఈ విషయాలను ఆయా మండల విద్యాశాఖాధికారులు పరిశీలించుకొని సెలవు దినాన్ని ప్రకటించాలని ఆదేశించారు.

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహిద్దాం



మాట్లాడుతున్న ఎస్పీ క్రిష్ణారావు

రాయచోటి: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలను సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేలా కేంద్ర పోలీసు దళాలు, జిల్లా పోలీసులు సమన్వయంతో పని చేయాలని జిల్లా ఎస్పీ బి.క్రిష్ణారావు సూచించారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ గ్రౌండ్‌లో కేంద్ర పోలీసు దళాలు, పోలీస్ అధికారులకు సార్వత్రిక ఎన్నికల విధులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర పోలీసు దళాలతో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా భౌగోళిక పరిస్థితులు, అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలు, పోలీస్ సబ్ డివిజన్ల గురించి విపులంగా తెలియజేశారు. ఎన్నికల నేపథ్యంలో జిల్లాకు కేంద్ర పోలీసు దళం ఎస్ఎస్‌బీ కంపెనీ చేరుకుందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి, ఎన్నికల సమయంలో పాటించాల్సిన నిబంధనలపై వివరించారు.

స్టాఫ్ నర్స్‌లకు పదోన్నతులు

కడప రూరల్: వైద్య ఆరోగ్య శాఖ ప్రాంతీయ కార్యాలయం (జోన్–4) పరిధిలో గురువారం స్టాఫ్ నర్స్ నుంచి హెడ్ నర్స్‌గా నిర్వహించిన పదోన్నతుల కౌన్సెలింగ్ ప్రశాంతంగా ముగిసింది. అర్హులైన 14 మందికి గాను 9 మంది పదోన్నతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆ శాఖ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ రత్నకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు, ఆదేశాల ప్రకారం కౌన్సెలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్ భక్తవత్సలం, సూపరింటెండెంట్ గోపాల్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ అతావుల్లా, బత్తనయ్య తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల జీవితానికి భరోసా

- రూ.50 లక్షల పరికరాల పంపిణీ
- ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు: అంగవైకల్యం అంటే బాధలు అనే భావం ఒకప్పుడు ఉండేదని, ప్రస్తుతం జగనన్న ప్రభుత్వం దివ్యాంగుల జీవనానికి భరోసా కల్పిస్తోందని ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆలింకో సంస్థ ద్వారా దివ్యాంగులకు, వయోవృద్ధులకు అవసరమైన ఉపకరణాల పంపిణీ కోసం ఏర్పాటు చేసిన సామాజిక సాధికారత శిబిరం గురువారం పట్టణంలోని హెచ్‌ఎమ్‌ఎమ్ హైస్కూల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పాల్గొని, రూ.50 లక్షల విలువైన ట్రై సైకిళ్లు, వీల్‌చైర్స్, బ్యాటరీ త్రీవీలర్స్, వినికిడి పరికరాలు, వాకింగ్ స్టిక్స్, బ్రెయిలీ కిట్స్ తదితర పరికరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తోందని, అర్హులందరూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలో కూడా ఏపీఎండీసీ వారి సహకారంతో ట్రై సైకిళ్లు, బ్యాటరీ త్రీవీలర్స్, అర్హులైన వారికి ఇంటిస్థలాల పట్టాలు అందజేయడం జరిగిందన్నారు. బ్యాటరీ వాహనాలను ఒకసారి చార్జ్ చేస్తే 40 కిలోమీటర్ల దూరం నడుస్తాయని, మరమ్మతులు వచ్చినా అలింకో వారే చేస్తారని తెలిపారు. పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి ఆలింకో సంస్థతో మాట్లాడి దివ్యాంగులకు పరికరాలు అందజేయాలని ప్రోత్సహించడంతో, అందుకు సీఎస్ఆర్ గ్రాంట్ జమ చేయడం జరిగిందన్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో 342 మంది విభిన్న ప్రతిభావంతులకు వివిధ రకాల పరికరాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, జెడ్పీటీసీ రత్నమ్మ, సర్పంచ్ శివయ్య, ఉప సర్పంచ్ తోట శివసాయి, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు, పట్టణ కన్వీనర్ సీహెచ్.రమేష్, మహేష్‌రెడ్డి, సూపరింటెండెంట్ శ్రీకాంత్, అనిల్, సుబ్బనరసారెడ్డి పాల్గొన్నారు.



బ్యాటరీ త్రీవీలర్స్ అందుకున్న వారితో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు

మహిళలకు ఆర్థిక 'చేయూత'

- జిల్లాలో 80,931 మందికి రూ.151.75 కోట్ల లబ్ధి
- జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

రాయచోటి: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వైఎస్ఆర్ చేయూత పథకం ద్వారా పేద మహిళలకు ఆర్థిక భరోసా లభిస్తోందని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గురువారం అనకాపల్లి జిల్లా కశింకోట మండలం పిసినికాడ నుంచి వరుసగా నాలుగో ఏడాది వైఎస్ఆర్ చేయూత కింద రాష్ట్ర వ్యాప్తంగా 26,98,931 మందికి రూ.5,060.49 కోట్ల ఆర్థిక సాయాన్ని బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ చేశారు. ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లాలోని 80,931 మంది అక్కాచెల్లెమ్మలకు రూ.151.75 కోట్ల లబ్ధిని జమ చేశారు. అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, డీఆర్‌డీఏ పీడీ సత్యనారాయణ, లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వైఎస్ఆర్ చేయూత ద్వారా 45 నుంచి 60 ఏళ్ల మధ్య వయసు గల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు ఒక్కొక్కరికి రూ.18,750 చొప్పున ఇస్తున్నట్లు పేర్కొన్నారు. లబ్ధిదారులు ఈ డబ్బును సద్వినియోగం చేసుకుని చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ మరింత అభివృద్ధి చెందాలన్నారు. ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తోందని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం వైఎస్ఆర్ చేయూత పథకం ద్వారా జిల్లాలోని 80,931 మంది అక్కాచెల్లెమ్మలకు మంజూరైన రూ.151.75 కోట్ల మెగా చెక్కును ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేశారు.




లబ్ధిదారులకు మెగా చెక్కును అందజేస్తున్న జాయింట్ కలెక్టర్, డీఆర్‌డీఏ పీడీ

నియోజకవర్గం	లబ్ధిదారుల సంఖ్య	లబ్ధి మొత్తం (రూ.కోట్లలో)
రాయచోటి	14927	27.19
రాజంపేట	9477	17.77
రైల్వేకోడూరు	10515	19.72
మదనపల్లి	16281	30.53
పీలేరు	15764	29.56
తంబళ్లపల్లి	13967	6.19

అడవిలో అమృతధార!

- వేసవిలో వన్యప్రాణుల దాహార్తికి చర్యలు
- ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్న అటవీశాఖ
- వన్యప్రాణుల కోసం చెట్లకు సాల్ట్‌లిక్స్ ఏర్పాటు



సాసర్‌పిట్‌ను నీటితో నింపుతున్న అటవీ సిబ్బంది



సాసర్‌పిట్ వద్ద దాహార్తి తీర్చుకుంటున్న వన్యప్రాణులు

రాజంపేట : వన్యప్రాణుల దాహార్తి తీర్చేందుకు అపర భగీరథునిలా అటవీశాఖ సన్నద్ధమవుతోంది. వేసవి కాలంలో నీటి కోసం వన్యప్రాణులు అటవీ పరిసర ప్రాంతాల్లోని జన నివాసాల్లోకి వచ్చేవి. ఆ సమయంలో కుక్కల బారిన లేదా రైళ్లు, వాహనాలు ఢీకొని మృత్యువాత పడుతున్నాయి. ఈ నేపథ్యంలో గత నాలుగేళ్లుగా వన్యప్రాణులు సంచరించే ప్రాంతాల్లో నీటి తొట్టెల్ని ఏర్పాటు చేసి వాటి దాహార్తి తీర్చే విధంగా అటవీ అధికారులు కృషి చేస్తున్నారు. ఈ చర్యలు విజయవంతం కావడంతో అటవీశాఖ ఈ ఏడాది కూడా వేసవి ప్రణాళికను రూపొందించింది. దాహార్తితో అలమటిస్తున్న వన్యప్రాణుల గొంతు తడిపేందుకు అన్ని చర్యలను ఉమ్మడి వైఎస్సార్ జిల్లాలో అటవీశాఖ తీసుకుంది. ఆ దిశగా కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. వన్యప్రాణులను అడవి దాటనీయకుండా ముందస్తు చర్యలకు ఉపక్రమించారు. చెట్లకు సాల్ట్ లిక్స్(లవణాలు, ఖనిజ పోషకాలు) ఏర్పాటు చేస్తున్నారు. వేసవికి వన్యప్రాణులు దాహార్తితో పాటు డీహైడ్రేషన్‌ను గురి కాకుండా ఉండేందుకు సాల్ట్‌లిక్స్‌ను అందుబాటులో ఉంచనున్నారు.

జనారణ్యంలోకి...

అన్నమయ్య జిల్లాలో శేషాచలం, పెనుశిల అభయారణ్యాలు ఉన్నాయి. 3.01 మిలియన్ల హెక్టార్లలో వైల్డ్‌లైఫ్ విస్తరించి ఉంది. రాజంపేట నియోజకవర్గం పరిధిలో లంకమల అభయారణ్యం ఉంది. ఇది వైఎస్సార్ జిల్లాలో కూడా విస్తరించి ఉంది. అన్నమయ్య జిల్లా వరకు 8 రేంజ్‌లు ఉన్నాయి. అవి రాజంపేట, రైల్వేకోడూరు, బాలపల్లె, సానిపాయి, చిట్వేలి, రాయచోటి, పీలేరు, మదనపల్లె రేంజ్‌లు. ఉమ్మడి జిల్లాలో ఉన్న అభయారణ్యాలలో వన్యప్రాణులు నీటి కోసం అలమటిస్తున్నాయి. అవి ప్రమాదాలకు గురవుతున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. శేషాచలం, లంకమల అభయారణ్యం, పెనుశిల అభయారణ్యాలలో వన్యప్రాణులు దాహార్తి తీర్చుకునేందుకు అటవీ పల్లెల వైపు చూస్తున్నాయి.

వేసవి కాలంలో...

వేసవిలో దట్టమైన అటవీ ప్రాంతంలో నీటి సమస్య ఉత్పన్నమవుతోంది. ఫలితంగా కొన్నిచోట్ల వన్యప్రాణులు గ్రామాల వైపు పరుగులు పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో పలు ప్రమాదాల బారినపడి, ప్రాణాలు కోల్పోతున్నాయి. భానుడి సెగతో వన్యప్రాణులు విలవిల్లాడుతున్నాయి. మదనపల్లె పరిధిలో అరునెలల కిందట ఐదు కృష్ణ జింకలు మృతి చెందాయి. తాజాగా నందలూరులోని నాగిరెడ్డిపల్లె శివార్లలో నీటికోసం దుప్పిలు వచ్చి మృత్యువాతపడ్డాయి. దీంతో అటవీశాఖ నీటి వనరులను కల్పించేందుకు చర్యలు తీసుకుంటోంది.

ఏయే జంతువులు..

అటవీ ప్రాంతంలో జింకలు, దుప్పిలు, కొండగొర్రెలు, అడవి బర్రెలు, అడవి పందులు, నెమళ్లు, చిరుతలు, పెద్దపులి, హనిబాడ్జర్, మనుబోతు, కణుజు, రోషకుక్కలు, తోడేళ్లు, నక్కలు, ఎలుగుబంట్లతోపాటు ఇతర జంతువులు, పక్షులు నీటి కోసం జన నివాసాల వైపు అడుగులు వేస్తున్నాయి. ఇవి సంచరించే ప్రాంతంలో నీటి వనరులు లేనప్పుడే ఇలా పల్లెల వైపు పరుగులు పెడుతున్నాయి.

పగలు కన్నా.. రాత్రుల్లోనే నీటికోసం..

అటవీ ప్రాంతంలో ఉన్న వన్య ప్రాణులు పగలు కన్నా..రాత్రుల్లోనే నీటికోసం అటవీ గ్రామాల శివారుల్లోకి వచ్చేస్తున్నాయి. రాత్రి వేళలో తోటల్లోకి వచ్చి నీటి కోసం పరుగులు తీయడం కనిపిస్తోందని ప్రత్యక్షంగా చూసిన రైతులు అంటున్నారు. వీటి వల్ల తోటలకు ఎలాంటి హాని ఉండదని, ఏనుగులతో హాని ఉంటుందని చెబుతున్నారు. తెల్లవారుజాము వరకు మైదాన ప్రాంతంలోనే దాహార్తి తీర్చుకొని సేద తీరుతుంటాయి. గుక్కెడు నీటి కోసం నీటి చలమలను వెతుక్కుంటూ వస్తున్నాయి.



అభయారణ్యాలు:	రేంజ్‌లు:
శేషాచలం,పెనుశిల	8
వన్యప్రాణులు ఉన్న ప్రాంతం:	సాసర్‌పిట్స్:
3.1 మిలియన్ హెక్టార్లు	50

వన్యప్రాణుల దాహార్తి తీర్చేందుకు ప్రత్యేక చర్యలు



శేషాచలం, పెనుశిల అభయారణ్యంలో వన్యప్రాణుల సంరక్షణకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నాము. నీటితొట్టెల్ని వన్యప్రాణులు సంచరించే ప్రదేశాల్లో ఏర్పాటు చేశాం. జిల్లా వ్యాప్తంగా 50 సాసర్‌పిట్‌లను అందుబాటులోకి తెచ్చాము. వీలైనంతవరకు పరిస్థితులను బట్టి సాసర్‌పిట్‌లో నీటిని నింపుతున్నాము. జంతువులకు నీటి సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకుంటున్నాం.

– ఎస్.వివేక్, జిల్లా అటవీ అధికారి

క్లుప్తంగా

హత్య కేసులో నిందితుల అరెస్టు

ములకలచెరువు : భూ తగాదాలతో ఈ నెల 3న అన్నదమ్ముల మధ్య జరిగిన ఘర్షణలో పూజారి క్రిష్ణప్ప (55) సొంత తమ్ముడి చేతిలో హతమయ్యాడు. మృతుడి కోడలు గీతాంజలి ఫిర్యాదు మేరకు ట్రైనీ డీఎస్పీ ప్రశాంత్ కేసు దర్యాప్తు చేపట్టారు. వారసత్వంగా వచ్చిన ఆస్తిని అన్న క్రిష్ణప్పకు తమ్ముడు గతంలోనే అమ్మేసినా మళ్లీ తనకు వాటా ఉందని కోర్టులో దావా వేసి పొలంలో సర్వే రాళ్లు నాటడంతో అన్నదమ్ముల కుటుంబీకుల మధ్య ఘర్షణ నెలకొందని డీఎస్పీ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో క్రిష్ణప్పపై దాడి జరగడంతో మృతి చెందారన్నారు. ఇందుకు కారకులైన పూజారి శ్రీరాములు(52) అతడి భార్య శాంతమ్మ(47), కుమారుడు సురేష్ (28)లను బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపామని డీఎస్పీ వెల్లడించారు.

సెల్‌ఫోన్ దొంగకు ఆరు నెలల జైలు

రాయచోటి టౌన్ : సెల్ ఫోన్ చోరీలకు పాల్పడిన నిందితుడికి ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ రాయచోటి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ ఇఫ్రాత్ ఫాతిమా తీర్పు చెప్పారు. టి.సుండుపల్లె ఎస్ఐ ఎస్‌కెఎం.హుస్సేన్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. సుండపల్లె మండల కేంద్రంలో నిర్వహించే వారాంతపు సంతలో జన సందోహం ఉన్న ప్రదేశంలో అదే మండలానికి చెందిన గుడిటి పవన్ కుమార్‌పై అప్పటి ఎస్ఐ భక్తవత్సలం సెల్‌ఫోన్ చోరీ కేసు నమోదు చేశారు. నిందితుడిని కోర్టులో హాజరుపరచగా విచారణలో నేరం రుజువు కావడంతో ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ జడ్జి తీర్పు ఇచ్చినట్లుగా ఎస్సై తెలిపారు. ప్రభుత్వ న్యాయవాది జి.సుజాత వాదించినట్లు తెలిపారు.

ఇంటర్ విద్యార్థులకు పరామర్శ



ప్రమాదంలో గాయపడ్డ విద్యార్థులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

చిన్నమండెం : మండలంలోని యర్రగుంట్ల మిట్ట వద్ద కళాశాలలో పరీక్షలు రాసిన చిన్నమండెంకు చెందిన వైఎస్ఆర్‌సీపీ నాయకుడు జమీర్ కుమారుడు అఫ్రాన్, ఆబిద్ కుమారుడు రహమత్ మోటకట్ల సమీపంలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి గాయపడ్డారు. ఈ పట్టణంలోని వెంకటేశ్వర ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డి గురువారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్‌రెడ్డి, యేహియాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగురాలి గెంటివేతపై ఫిర్యాదు



ఫిర్యాదు చేస్తున్న పూర్ణిమ

మదనపల్లె : బంధువులే రాబందులై దివ్యాంగురాలిని ఇంటి నుంచి గెంటివేసిన ఘటనపై బాధితురాలు రజిత అక్క గంగాదేవి, మహాకార్య ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు పూర్ణిమ, ఏపీ దివ్యాంగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ కలిసి, తాలూకా సీఐ ఎస్.శేఖర్‌కు ఫిర్యాదు చేశారు. రజితపై పలుమార్లు ఇటువంటి ఘటనలు జరిగాయని పేర్కొన్నారు. నిందితులపై కేసు నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ తిరుపతి సంఘం ఇన్‌చార్జులు రెడ్డయ్య పురుషోత్తం రెడ్డి, జిల్లా కార్యదర్శి రఘు, మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో యువతకు పెద్దపీట

ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి



టీడీపీని వీడి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీ కండువాలను కప్పుకున్న దృశ్యం

రాయచోటి : జగన్ పాలనలో యువతకు పెద్దపీట వేయడం జరిగిందని, రానున్న రోజుల్లోనూ వారి సంక్షేమం, అభివృద్ధికి సీఎం కృషి చేస్తారని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రాయచోటి పట్టణంలోని పలు ప్రాంతాలకు చెందిన మైనార్టీలు గురువారం టీడీపీని వదలి వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా చేరిన వారికి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేస్తున్న అభివృద్ధిని చూసి వైఎస్సార్‌సీపీలో చేరామని యువకులు తెలిపారు. తమ మద్దతు వైఎస్సార్‌సీపీకి ఎల్లవేళలా ఉంటుందని బీరాంసాబ్ వీధి ప్రజలు, మహిళలు ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఎదుట స్పష్టం చేశారు. మంచి ఆలోచనలతో పట్టణ అభివృద్ధికి సహకరించే వారిని ప్రోత్సహిస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో పోలిస్తే రాయచోటి పట్టణం ఎంతో అభివృద్ధి చెందిన ప్రాంతంగా గుర్తింపు పొందిందన్నారు. నియోజకవర్గాన్ని ప్రశాంత వాతావరణంలో ఉంచాలన్నదే తమ లక్ష్యమన్నారు, రౌడీయిజం, కబ్జాలు, అక్రమ సెటిల్‌మెంట్లు, సివిల్ పంచాయతీలు, గూండాయిజాలను తాము పూర్తిగా రూపుమాపామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషా, వైస్ చైర్మన్ ఫయాజ్ రెహమాన్, ఆసీఫ్, అలీఖాన్, ఫయాజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణకారుల చేరిక

కొత్తపల్లెకు చెందిన స్వర్ణకారులు జమాల్ ఖాన్, హబీబ్, మహబూబ్ బాషా, రాకెట్ పీడీ యజమాని మహబూబ్ బాషా, ఖాదర్ వలి, షాకీర్ తదితరులు కొత్తపల్లెలోని మాజీ కో-ఆప్షన్ సభ్యుడు జాఫర్ అలీకాన్ స్వగృహంలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు.

పెద్దకుళాయి వీధిలో....

వైఎస్సార్‌సీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో 31వ వార్డులోని పెద్దకుళాయి వీధిలో 20 కుటుంబాలు టీడీపీని వీడి ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో షేక్ మహమ్మద్ హనీఫ్, షేక్ మహమ్మద్ వసీం, మహమ్మద్ సమీర్, మహమ్మద్, షేక్ షకీబుద్దీన్, షేక్ మహమ్మద్ జునైద్ షేక్ మహమ్మద్, రసూల్, షేక్ మహ్మద్ గౌస్, మహమ్మద్ ఫరూక్, మహమ్మద్ ఖైజర్, సమీర్, మన్సూర్, నవాజ్ ఉన్నారు.

బీరాంసాబ్ వీధిలో.....

పట్టణంలోని బీరాంసాబ్ వీధిలో 30 కుటుంబాలు టీడీపీని వదలి ఎమ్మెల్యే సమక్షంలో వైసీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో ఎం హబీబుల్లా ఖాన్, ఆసీఫుల్లా ఖాన్, జాఫర్ బాషా, సాదిక్ ఖాన్, రమణ, ఆరీఫ్ ఖాన్, తన్వీర్ ఖాన్, జమీర్ ఖాన్, ఇర్ఫాన్, ఇమ్రాన్, రఫీ ఉల్లా, ఖాదర్ బాష తదితరులు ఉన్నారు.

ఎన్నికల్లో మీడియా పాత్ర కీలకం

జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్



పాత్రికేయులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

రాయచోటి : ప్రజాస్వామ్యంలో ఎన్నికల సమగ్రత, పారదర్శకత, జవాబుదారీతనాన్ని మెరుగుపరచడంలో మీడియా పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ తెలిపారు. రాయచోటి కలెక్టరేట్‌లోని స్పందన హాల్‌లో ఎన్నికల్లో మీడియా పోషించాల్సిన పాత్రపై విలేకరులకు డీసీసీ బ్యాంక్ డీఆర్‌ఓఎస్‌డీ గురప్ప పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కుతో సరైన నాయకుడిని ఎన్నుకునేలా ఓటర్లకు సహాయపడాలని తెలిపారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వేయడానికి మీడియా సహకరించాలన్నారు. ఎన్నికల్లో వాస్తవ విషయాల కంటే అసత్యమైన విషయాలే త్వరగా వ్యాప్తి చెందుతాయన్నారు. కావున ఫేక్ న్యూస్ కాకుండా సత్యమైన, వాస్తవిక దృష్టితో వార్తలు ప్రసారం అయ్యేలా మీడియా ముఖ్య భూమిక పోషించాలన్నారు. ఎన్నికలకు సంబంధించి అధికారిక సమాచారాన్ని ఐఅండ్‌పీ ద్వారా తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి, భరత్ కుమార్ రెడ్డి, డీపీఆర్‌ఓ పురుషోత్తం, ధర్మానాయక్, జిల్లా పంచాయతీ అధికారి ధనలక్ష్మి, విలేకరులు పాల్గొన్నారు.

హెచ్‌పీసీఎల్‌లో ఎమర్జెన్సీ మాక్‌డ్రిల్

ఆయిల్ లీక్ ఘటనతో అప్రమత్తమైన కార్మికులు



గాయపడిన వర్కర్‌ను స్ట్రెచర్‌లో తీసుకెలుతున్న సిబ్బంది

సిద్దవటం : మండలంలోని భాకరాపేట సమీపంలోని హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్‌లోని ఎమర్జెన్సీ-1లోని పెట్రోల్ ట్యాంకర్‌లో గురువారం ఆయిల్ తీస్తుండగా లోపల రూఫ్ తిరగబడి ఆయిల్ లీక్ అయింది. మంటలు చెలరేగడంతో అక్కడ వర్కర్ ఫైర్ అని గట్టిగా అరిచారు. హెచ్‌పీసీఎల్ సిబ్బంది సైరన్ మ్రోగించారు. సిబ్బంది అప్రమత్తమై ఆటోమెటిక్ పరికరాలతో ఆ మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. అదుపులోకి రాకపోవడంతో ఐఓసీ, ఏజీపీ, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, ఫైర్ సిబ్బంది సహకారంతో ఫోమ్‌తో వాటర్‌తో మంటలను అదుపుచేశారు. పది మంది వర్కర్లకు ప్రమాదం జరగడంతో వారిని స్ట్రెచర్‌పై మెడికల్ క్యాంపు వద్దకు తీసుకొచ్చారు. వైద్యుడు డాక్టర్ శివకుమార్ పరీక్షించి ఆరుగురిని రిమ్స్ ఆసుపత్రికి 108 వాహనంలో తరలించారు. ఇదంతా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన మాక్‌డ్రిల్. అధికారులు కార్మికుల అప్రమత్తతను పరీక్షించారని, అందరూ స్పందించడం సంతృప్తికరంగా ఉందని కర్మాగారాల డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ క్రిష్ణమూర్తి తెలిపారు. సిబ్బంది అప్రమత్తతపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అనూరాధ(ఏపీఎస్‌డీఎంఏ), హెచ్‌పీసీఎల్ డిపో చీఫ్ రీజనల్ మేనేజర్ మూల నాగసతీష్, డిపో మేనేజర్ బి.మన్మథరావు, అధికారులు ధర్మారావు, వై. ప్రసాద్, ఓబయ్య, సునీల్‌కుమార్‌పాండే, గోపాలక్రిష్ణ, వై.వెంకటేశ్వర్లు, ఏజీపీ రాజీవ్‌రాజన్, ధర్మారావు, రామచంద్ర, బాబయ్య, తదితరులు పాల్గొన్నారు.

అడవి జంతువనుకుని ఆమెను.. కాల్చారు

మహిళపై తుపాకీ కాల్పుల ఘటనలో ముగ్గురు అరెస్ట్



తుపాకీ కాల్పుల ఘటనలో నిందితుల అరెస్టు చూపుతున్న డీఎస్పీ ప్రసాద్ రెడ్డి

మదనపల్లె : అడవిలో వేటకు వెళ్లిన కొందరు... జంతువనుకుని నాటు తుపాకీతో ఎస్టీ మహిళపై కాల్పులు జరిపారని డీఎస్పీ ప్రసాద్‌రెడ్డి తెలిపారు. తాలూకా పోలీస్ స్టేషన్‌లో విలేకరులకు డీఎస్పీ వివరాలు వెల్లడించారు. గత జనవరి 29వ తేదీన సాయంత్రం మదనపల్లి మండలం మాలేపాడు పంచాయతీ ఆవులపల్లెకు చెందిన దిన్నెపాటి సిద్దప్ప భార్యపాపులమ్మ (50), గ్రామానికి సమీపంలోని అడవి వద్ద రాగి పొలంలో పనిచేసుకుంటున్నారు. అదే గ్రామానికి చెందిన శివ శ్రీరాములు(48), అతని స్నేహితులు మండెం నాగరాజా (38), గొల్ల శ్రీనివాసులు(45) అటవీ జంతువుల వేటకు వెళ్లారు. పాపులమ్మ పొలంలో పనులు చేస్తుండగా, వేటగాళ్లు అటవీ జంతువు అనుకుని నాటు తుపాకీతో కాల్పులు జరిపారు .గాయపడిన ఆమెను హుటాహుటిన స్థానికులు మదనపల్లి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఎస్ఐ రవికుమార్ విచారణ చేపట్టారు. ప్రత్యేక బృందంతో నిందితులను మదనపల్లి- రామసముద్రం మార్గంలోని మాలేపాడు క్రాస్ వద్ద అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. వారి వద్ద నాటు తుపాకీ, సీసము రవ్వలు, నల్లమందు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. రిమాండ్ నిమిత్తం నిందితులను కోర్టులో హాజరు పరిచామన్నారు. కేసు దర్యాప్తులో కీలకంగా వ్యవహరించిన సీఐ శేఖర్, ఎస్ఐ రవికుమార్ తో పాటు దర్యాప్తు బృందాన్నిడీఎస్పీ అభినందించారు.

మహిళ ఆత్మహత్య

పెద్దతిప్పసముద్రం : మండలంలోని కాట్నగల్లు పంచాయతీ కాకిమారుపల్లికి చెందిన విజయ్ కుమార్ భార్య రత్నమ్మ (47) పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. ఎస్సై రవీంద్రబాబు వివరాల మేరకు.. దాయాదుల మధ్య నెలకొన్న ఆస్తి వివాదాల కారణంగా రత్నమ్మ తీవ్ర మనస్తాపానికి లోనైంది. జీవితంపై విరక్తి చెందిన రత్నమ్మ ఈ నెల 5న ఇంట్లోనే పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ తరుణంలో తిరుపతి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సదరు మహిళ పరిస్థితి విషమించి గురువారం మృతి చెందినట్లు ఎస్ఐ రవీంద్రబాబు పేర్కొన్నారు.

విద్యుత్తు షాక్‌తో చిన్నారికి గాయాలు



తీవ్రంగా గాయపడిన చిన్నారి రోహిత్

మదనపల్లె : విద్యుత్తు షాక్ తో చిన్నారి తీవ్రంగా గాయపడిన సంఘటన చిత్తూరు జిల్లా పుంగనూరులో జరిగింది. బోరింగ్ వీధికి చెందిన చిన్నారెడ్డి, కస్తూరి దంపతుల కుమారుడు లోహిత్(05) ఇంట్లో వాటర్ హీటర్‌ను తాకి విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. వాటర్ హీటర్‌ను ఆఫ్ చేయడం తండ్రి చిన్నారెడ్డి మరిచిపోవడంతో, ప్రమాదవశాత్తూ చిన్నారి ముట్టుకొని తీవ్రంగా గాయపడ్డాడు. తల్లిదండ్రులు వెంటనే చిన్నారిని 108 వాహనంలో మదనపల్లి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు. చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం తిరుపతికి రెఫర్ చేశారు.

నేడు బ్రహ్మంగారి కల్యాణం

బ్రహ్మంగారిమఠం : పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి, గోవింద మాంబల కళ్యాణం శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించనున్నారు. కళ్యాణం తిలకించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొననున్నారు. గురువారం సుప్రభాతంతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి.

కర్ణాటక మద్యం స్వాధీనం



మద్యం, నిందితుడిని చూపుతున్న పోలీసులు



పట్టుకున్న మద్యం సీసాలతో సెబ్ అధికారులు

వాల్మీకిపురం : కర్ణాటక మద్యం అక్రమంగా తరలిస్తున్న యువకుడిని అరెస్టు చేసినట్లు వాల్మీకిపురం సీఐ పులిశేఖర్ తెలిపారు. స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలో శుక్రవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ప్రైవేటు బస్సులో ప్రయాణిస్తున్న జయదేవ్ వద్ద సంచిలో 180 ఎంఎల్ 8 టెట్రా ప్యాకెట్లు, 500 ఎంఎల్ 4 టిన్ బీర్ల కర్ణాటక మద్యం పట్టుబడడంతో సీజ్ చేశారు. సీఐ మాట్లాడుతూ ఎక్కడైనా కర్ణాటక మద్యం అక్రమ రవాణా, నాటుసారా తయారీ, విక్రయాలు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది దస్తగిరి, అబ్దుల్లా, రిజ్వాన్, తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరి అరెస్టు

ప్రొద్దుటూరు క్రైం : పాండిచ్చేరి మద్యం విక్రయిస్తున్న శ్రీనివాసరెడ్డి, చంద్రమోహన్‌రెడ్డిలను అరెస్ట్ చేసినట్లు సెబ్ ఇన్‌స్పెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. విలేకరులతో గురువారం ఆయన మాట్లాడుతూ ఎర్రగుంట్ల రోడ్డులోని వాసవీ సర్కిల్ వద్ద మద్యం విక్రయిస్తున్నారని సమాచారం రావడంతో ఎస్ఐ కిశోర్, సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించామన్నారు. ఇరువురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద రూ.60 వేల విలువ చేసే మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.పాండిచ్చేరి రాష్ట్రం నుంచి ఇక్కడికి అక్రమంగా మద్యం తెచ్చుకొని ప్రొద్దుటూరుతోపాటు జమ్మలమడుగు తదితర ప్రాంతాల్లో అధిక రేట్లకు విక్రయించేవారన్నారు. స్టేషన్ పరిధిలో అక్రమ మద్యంతో పాటు ఇసుక రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. మట్కా జూదం, పేకాట, క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్‌స్పెక్టర్ హెచ్చరించారు.

యాళివాహనంపై ఊరేగుతున్న భద్రకాళీ సమేతుడు



యాళివాహనంపై ఊరేగుతున్న భద్రకాళీ సమేతుడు

రాయచోటి టౌన్ : రాయచోటి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం యాళివాహనంపై భద్రకాళీ సమేత వీరభద్రస్వామి రాయచోటి పురవీధులలో ఊరేగారు. ఆలయ పాలక మండలి అధ్యక్షురాలు పోలంరెడ్డి విజయ, ఆలయ ఈవో డివి.రమణారెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు స్వామి, అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తులకు పూజలు చేసి రంగురంగుల పూలు, పట్టువస్త్రాలు, బంగారు ఆభరణాలతో అలంకరించారు. యాళివాహనం ఉంచి పట్టణ పురువీధులలో ఊరేగించారు. భక్తులు అడుగడుగునా పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

బాలికా విద్యతోనే వివక్ష లేని సమాజం

మహిళా దినోత్సవ వేడుకల్లో వైవీయూ వీసీ ఆచార్య చింతా సుధాకర్

వైవీయూ : ప్రతి బాలిక ఉన్నత విద్యావంతురాలు కావాలని, తద్వారా వివక్ష లేని సమాజాన్ని సంపూర్ణంగా చూడవచ్చని యోగి వేమన విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్ పేర్కొన్నారు. వైవీయూలోని సురభి సమావేశ మందిరంలో గురువారం 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం' నిర్వహించారు. వీసీ మాట్లాడుతూ మహిళల ప్రగతి ద్వారా సమాజాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఎస్కేయూ మాజీ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి. కుసుమకుమారి మాట్లాడుతూ మహిళలు వారి హక్కును సాధించి తీసుకోవాలన్నారు. మహిళల అభ్యుదయం కోసం రాజా రామ్మోహన్ రాయ్, వీరేశలింగం వంటి సంఘసంస్కర్తలు కృషి చేశారని తెలిపారు. వైవీయూ రిజిస్ట్రార్ ఆచార్య వై.పి.వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మహిళలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ విశ్వవిద్యాలయాల పాలకమండలిలో 50 శాతం మందిని తీసుకున్నారని తెలిపారు. వైవీయూ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.రఘునాథరెడ్డి మాట్లాడుతూ మహిళలు ప్రవేశించని రంగం లేదని, ప్రతి రంగంలోనూ మహిళల భాగస్వామ్యం ఉందని స్పష్టం చేశారు. పాలకమండలి సభ్యులు ఆచార్య చంద్రమతి శంకర్ మాట్లాడుతూ ఉన్నత స్థలాల్లో నిలిచేందుకు మహిళలు ప్రయత్నించాలన్నారు. వైవీయూ మహిళా సెల్ సమన్వయకర్త ఆచార్య పి. రమాదేవి మాట్లాడుతూ మహిళా దినోత్సవం వెనుక ఉన్న చరిత్రను సంక్షిప్తంగా వివరించారు. మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు అతిథులు బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్య జి.కాత్యాయని, డా.ప్రమీల మార్గరేట్, డా.ఎల్.దాక్షాయణి, కె.వేణి సుజాత, అధ్యాపకులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

ఓట్ల కోసమే టీడీపీ సానుభూతి

కడప కార్పొరేషన్ : ఓట్ల కోసమే టీడీపీ నాయకులు క్రిష్టియన్ మైనార్టీలపై సానుభూతి చూపుతున్నారని ఏపీ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మెన్ పులి సునీల్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయంలో కడప ఇండిపెండెంట్ పాస్టర్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ టీడీపీ నాయకులు ఇటీవల క్రిష్టియన్ మైనార్టీలతో సమావేశం నిర్వహించి, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఆయా వర్గాలు ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పడం సరికాదన్నారు. టీడీపీ ప్రభుత్వంలో మైనార్టీలపై ఎన్నో దాడులు జరిగాయన్నారు. దైవ సేవ చేస్తున్న పాస్టర్లు, అర్చకులు, మౌల్వీలకు జగనన్న గౌరవ వేతనం ఇస్తున్నారని గుర్తు చేశారు. వారు ఎప్పుడూ అండగా ఉంటారని తెలిపారు. జయ్ కిషోర్, పాస్టర్లు షద్రక్ రాజు, పీడీకే దాస్, సుధీర్ పాల్గొన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు మృతి

• ఐచర్ వాహనం ఢీకొని



పోలయ్య (ఫైల్)

ఒంటిమిట్ట : ఒంటిమిట్టలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి గురువారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసుల వివరాల మేరకు నందలూరు మండలం కుమ్మరపల్లెకు చెందిన పోలయ్య (45) స్కూటర్‌లో కడపకు వెళ్తుండగా కడప వైపుగా వస్తున్న ఐచర్ వాహనం ఒంటిమిట్టలోని స్థానిక షాదీఖాన వద్ద ఢీకొంది. పోలయ్యను కడప రిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్ఐ మధుసూదన్ రావు తెలిపారు.

• ప్రైవేట్ అంబులెన్స్ ఢీకొనడంతో...



మృతుడు వెంకటరమణ

మదనపల్లె : పట్టణంలోని అనపగుట్టకు చెందిన జి ఎల్లప్ప(48), తన స్నేహితుడు గుర్రంకొండకు చెందిన జి వెంకటరమణతో కలసి ద్విచక్ర వాహనంలో వాల్మీకిపురం వెళ్తున్నారు. శానిటోరియం వద్ద ఎదురుగా వచ్చిన ప్రైవేట్ అంబులెన్స్ వాహనం ఢీకొంది. ప్రమాదంలో ద్విచక్ర వాహనాన్ని నడుపుతున్న ఎల్లప్ప అక్కడికక్కడే దుర్మరణం చెందగా, తీవ్రంగా గాయపడిన జి వెంకటరమణను 108 వాహనంలో తిరుపతికి తరలిస్తుండగా పీలేరు సమీపంలో పరిస్థితి విషమించి మృతి చెందాడు. తాలూకా ఎస్ఐ వెంకటేష్ కేసు విచారణ చేస్తున్నారు.

• జేసీబీ ఢీకొనడంతో...

మదనపల్లె : బైక్‌ను జేసీబీ ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం మదనపల్లి మండలంలో జరిగింది. కుటుంబీకుల వివరాల మేరకు మండలంలోని కొత్తపల్లి పంచాయితీ, బండికిందపల్లెకు చెందిన రహంతుల్లా(40) వ్యక్తిగత పనులపై ద్విచక్ర వాహనంలో పుంగనూరుకు వెళుతుండగా, నాయునోరిపల్లి వద్ద ఎదురుగా వచ్చిన జేసీబీ ఢీకొంది. ప్రమాదంలో గాయపడిన రహంతుల్లాను స్థానికులు ప్రైవేట్ ఆటోలో మదనపల్లి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు నిర్ధారించారు. తాలూకా పోలీసులు కేసు విచారణ చేస్తున్నారు.

వేర్వేరు ఘటనల్లో ముగ్గురు ఆత్మహత్యాయత్నం

మదనపల్లె : వేర్వేరు ఘటనల్లో ముగ్గురు మహిళలు ఆత్మహత్యాయత్నానికి పాల్పడి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. తంబళ్లపల్లె మండలం గుండ్లపల్లికి చెందిన కిషోర్ కుమార్ భార్య వసంత కుమారి (21) కుటుంబ సమస్యలతో పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే 108 వాహనంలో మదనపల్లి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు. కురబలకోటలోని మద్రిమాను వీధికి చెందిన రెడ్డప్ప కుమార్తె రెడ్డి రాణి (20), కుటుంబ సమస్యలతో నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారు. బి కొత్తకోట మండలం గొల్ల పల్లె కు చెందిన రామయ్య కుమార్తె కవిత (22), తల్లిదండ్రులు మందలించడంతో మనస్థాపం చెంది నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. బాధజతుల కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసులు విచారణ చేస్తున్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా Bank of Baroda
మదనపల్లి శాఖ, సంఘం ఫంక్షన్ హాల్ దగ్గర, కదిరి రోడ్, మదనపల్లి

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదువుకునే అనుబంధం 4 ప్రకారం)

క్రింది సంతకందారుడు బ్యాంక్ ఆఫ్ బరోడా కు అధీకృత అధికారి. సదరు అధికారివారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 మరియు 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనల 2002 లోని నిబంధన 3తో చదువుకొనేలా చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని దిగువ పేర్కొన్న ఋణగ్రహీతలు / హామీదారులకు నోటీసులో తెలిపిన బకాయి నోటీసు అందిన 60రోజుల లోగా చెల్లించవలని కోరుతూ ఈ దిగువ తెలిపిన తేదీన డిమాండ్ నోటీసు ఇవ్వడమైనది.

సదరు బకాయి మొత్తాన్ని ఋణగ్రహీత / హామీదారులు చెల్లించనందు వలన క్రింద వివరించిన ఆస్తిని సదరు నిబంధనలులోని నిబంధన 8 తో చదువుకొనే చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్(4) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని ఈ దిగువ తెలిపిన తేదీన క్రింది సంతకందారుడు స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీత / హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

సదరు ఆస్తితో ఎవ్వరూ ఎలాంటి వ్యవహారం చేయరాదని మరియు ఒక వేళ ఎవ్వరైనా సదరు ఆస్తితో వ్యవహారం చేసినచో ఋణగ్రహీత / హామీదారు / తనఖాదారులకు చెల్లించాల్సిన బకాయి మొత్తం మరియు దానిపై గల వడ్డీ మొత్తాలకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారి ఛార్జికి లోబడి ఉండునని ముఖ్యంగా ఋణగ్రహీత / హామీదారు / తనఖాదారులకు మరియు ప్రజలకు ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తులు విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్(4) లోని నిబంధనలు గమనించగలరు.

1) ఋణగ్రహీత : మెస్సర్స్ బాలు డిజిటల్ ఆర్ట్స్, ప్రొప్రయిటర్ గా ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీ కరమల మధు, డి.నెం.9-115-13-2బి, బుగ్గవంక కొనసాగింపు, ఆర్.వి.నాయుడు వీధి, యస్ఆర్ఎమ్‌టి ట్రాన్స్‌పోర్ట్, మదనపల్లి, చిత్తూరు జిల్లా-517325.
హామీదారు / తనఖాదారు : శ్రీ కె.మురళీ శంకర్, తండ్రి : శ్రీ దక్షిణామూర్తి, నివాసం : డి.నెం.8-175, శాస్త్రి వీధి, మదనపల్లి, చిత్తూరు జిల్లా-517325.
బకాయి సొమ్ము : తేది.19.12.2023 నాటికి రూ.4,04,969.06 పై (అక్షరాల నాలుగు లక్షల నాలుగు వేల తొమ్మిది వందల అరవై తొమ్మిది రూపాయల ఆరు పైసలు మాత్రమే) మరియు తిరిగి చెల్లించే వరకు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ ప్లస్ కాస్ట్స్, ఛార్జీలు మరియు ఖర్చులతో సహా.
డిమాండ్ నోటీసు తేది : 14.12.2023 స్వాధీనం తీసుకున్న తేది : 02.03.2024
స్థిరాస్తుల వివరములు : మదనపల్లి, శాస్త్రి వీధి, 2వ లేన్, డి.నెం.8-174 వద్ద సర్వే నెం.178, 179 మరియు 180 లలోని 211.33 చదరపు గజములు మరియు 634 చదరపు అడుగులు ఆర్‌సిసి రూఫ్ ఇల్లు తో గల రెసిడెన్షియల్ ఆస్తి.
(మదనపల్లి యస్ఆర్ఓ. సందరి తేది.23-09-2001 నాటి అమ్మకపు దస్తావేజు నెం.4321/2001 ప్రకారం శ్రీ కథాసాగరం మురళీ శంకర్ గారి పేరున కలదు.)
హద్దులు : తూర్పు : శాస్త్రి వీధి 2వ లేన్, పడమర : మున్సిపల్ స్కావెంజర్స్ లేన్, ఉత్తరం : డి.నెం.8-175తో గల కె.ఆదిలక్ష్మమ్మ గారి ఇల్లు, దక్షిణం : గంగులరెడ్డి గారి డి.నెం.8-173 తో గల ఇల్లు & లేన్.

2) ఋణగ్రహీత : శ్రీ కరమల మధు, తండ్రి : శ్రీ కరమల రత్నమాచారి, నివాసం : డి.నెం.9-115-13-2బి, బుగ్గవంక కొనసాగింపు, ఆర్.వి.నాయుడు వీధి, యస్ఆర్ఎమ్‌టి ట్రాన్స్‌పోర్ట్ దగ్గర, మదనపల్లి, చిత్తూరు జిల్లా-517325.
హామీదారు : శ్రీ కె.మురళీ శంకర్, తండ్రి : శ్రీ దక్షిణామూర్తి, నివాసం : డి.నెం.8-175, శాస్త్రి వీధి, మదనపల్లి, చిత్తూరు జిల్లా-517325.
బకాయి సొమ్ము : తేది.09.12.2023 నాటికి రూ.21,67,860.14 పై (అక్షరాల ఇరవై ఒక్క లక్షల అరవై ఏడు వేల ఎనిమిది వందల అరవై రూపాయల పధ్నాలుగు పైసలు మాత్రమే) మరియు తిరిగి చెల్లించే వరకు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ ప్లస్ కాస్ట్స్, ఛార్జీలు మరియు ఖర్చులతో సహా.
డిమాండ్ నోటీసు తేది : 14.12.2023 స్వాధీనం తీసుకున్న తేది : 02.03.2024
స్థిరాస్తి వివరములు : చిత్తూరు జిల్లా, మదనపల్లి, శాస్త్రి వీధి, వార్డు నెం.10, సర్వే నెం.178 & 179 లలోని డి.నెం.10-91 వద్ద 103.88 చదరపు గజములు విస్తీర్ణంలో నిర్మించిన భవనము తో గల రెసిడెన్షియల్ ఆస్తి.
(మదనపల్లి యస్ఆర్ఓ. సందరి తేది.27-09-2016 నాటి అమ్మకపు దస్తావేజు నెం.6372/2016 ప్రకారం శ్రీ కరమల మధు గారి పేరున కలదు.)
హద్దులు : తూర్పు : మున్సిపల్ లేన్, పడమర : శాస్త్రి వీధి, ఉత్తరం : ఆర్.రంగారెడ్డి గారి స్థలము, దక్షిణం : ఆర్.లక్ష్మణ రావు గారి ఖాళీ స్థలము.

తేది : 02.03.2024, ప్రదేశం : మదనపల్లి సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా, మదనపల్లి శాఖ

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION
■ Wanted to successful pass Degree and PG in Distance Mode. Contact: 9642656449, 9703116054

SERIVCES

CHANGE OF NAME
■ I, LATA MAHESWARI ALLUTLA (OLD NAME) R/o D.NO.1/346-7, POSTAL COLONY, BOLLAVARAM, PRODDATUR (TO & MA), YSR KADAPA (DI), A.P. NOW CHANGED MY NAME AS ALLUTLA LATHA MAHESWARI (NEW NAME)
■ I, PRUDHVI SRINIVASULU (OLD NAME) (IN MY HDFC BANK SB ACCOUNT NO.50100005857811) R/o D.NO. 6/464, ARTS COLLAGE ROAD, PRODDATUR (TO & MA), YSR (DI), A.P. NOW I HAVE CHANGED MY NAME AS SHAIK SIDDIQ S/o PRUDHVI VENKATA RAMANA (NEWNAME)

WANTED
■ Require ITI Electricians freshers & Exp. for KURNOOL MNC COMPANY, Sal: 12,000/- to 15,000/- Accommodation free. Lava Kumar- 9966210410, 9182063443
■ కడప టౌన్‌లోని GMR స్కూల్‌లో పనిచేయుటకు అనుభవజ్ఞులైన ప్రీ-ప్రైమరీ, ప్రైమరీ (1 to 5) మరియు హై స్కూల్ (6 to 10) టీచర్లు (అన్ని సబ్జెక్టులకు) హాస్టల్ వార్డెన్లు మరియు అడ్మిషన్స్ చేయుటకు PRO లు కావలెను. 9000041111, 7382183100
■ SSC/ఇంటర్, Degree, ITI, డిప్లొమా (PIF) అయ్యి ఖాళీగా ఉన్న 39 స్త్రీ/పురుష పని చేయుటకు కావలెను. జీతం: 14,000+6,000 DA+ఫ్రీరూమ్, నో ఫీజు. కడప. 85024 00350.
■ ప్రముఖ కార్పొరేట్ Company వారి Franchise తో మంచి Income పొందండి మరియు CENTRAL GOVT. WORKS మండలాల వారిగా చేయుటకు, ఆసక్తిగలవారు సంప్ర : 9000977523.
■ బస్సు డ్రైవర్, వార్డెన్, క్లర్క్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్, వంట మనిషి, వాచ్‌మెన్, ఆయా కావలెను. సంప్ర: 9966006758
■ కలికిరి 132/33 KV సబ్‌స్టేషన్ యందు Diploma (Elec) OC-1, SC(W)-1, OC (W)-1, BC-B-1 Skilled ITI (Elec) BC-E (W)-1, BC-A-1, OC-1, SC(W)-1 Shift Duties చేయుటకు కావలెను. పై అర్హత ఉన్న వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు.Cont: B.C.రాజేష్. 9441080839
■ కడప ఓల్డ్ రిమ్స్ దగ్గర శ్రీనివాస లాడ్జి నందు పనిచేయుటకు మేనేజర్ కావలెను. రిటైర్డ్ ఎంప్లాయ్‌కి ప్రాధాన్యత. సంప్ర : 9000883760

గమనిక

సాక్షి క్లాసిఫైడ్స్ కొరకు సంప్రదించండి
9705907418
9705944423
9010223797
9010072409